విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 23 ఏప్రిల్ 2025 8 పేజీలు

దారుణ హత్య

టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి మృతి

- కత్తులతో దాడిచేసిన నలుగురు దుండగులు
- ఒంగోలులోని తన కార్యాలయంలోనే ఘటన
- మృతదేహం ఒంగోలు రిమ్స్‌కు తరలింపు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో- ఒంగోలు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్యే ఈదర హరిబాబు బావమరిది ముప్పవరపు వీరయ్య చౌదరి దారుణ హత్యకు గురయ్యాడు. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో తన కార్యాలయంలో ఉన్న ముప్పవరపు వీరయ్య చౌదరినిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. 15కు పైగా కత్తిపోట్లు దించటంతో ఒక్కసారిగా అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. అక్కడినుండి ఒంగోలులోని వెంకటరమణ నర్సింగ్ హోమ్‌కు తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ముప్పవరపు వీరయ్య చౌదరి తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులు, నాగులుప్పలపాడు మండలం ఎంపీపీగా పని మిగతా 2 లో ...

పారిశుద్ధ్య కార్మికుల నిరాహార దీక్ష

- సమస్యల పరిష్కారించాలని డిమాండ్
- అధికారుల వేధింపులను ప్రశ్నించిన ఏఐటీయూసీ నాయకులు
- సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాలు
- కార్మికులతో చర్చలు జరిపిన మున్సిపల్ కమిషనర్
- దీక్ష విరమించిన కార్మికులు

విశాలాంధ్ర - రేపల్లె : మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు అధికారుల స్పందన లభించడం కార్మికుల ఐక్యతకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. రేపల్లె పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా పని ప్రదేశంలో కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అధికారుల చర్యలను ఖండిస్తూ మంగళవారం పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు నాగాంజనేయులు పాల్గొన్నారు. ఈ దీక్షలను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ పోరాటమే సమస్యల పరిష్కారానికి మిగతా 2 లో ...

మే 15 నుంచి 18 వరకు ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రభాకర్

విశాలాంధ్ర - కనిగిరి: మే 15 నుంచి 18 వరకు జరుగు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కనిగిరిలో హలో యువత చలో తిరుపతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రభాకర్ హలో యువత చలో తిరుపతి కరపత్రాలను పంపిణీ చేస్తూ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి జాతీయ మహాసభలకు యువత వస్తున్నారని, 29 రాష్ట్రాల నుంచి జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా హాజరవుతారని ఆయన తెలిపారు. మే 15వ తేదీ వేలాదిమంది యువతతో భారీ ర్యాలీతో పాటు బహిరంగ సభ జరుగుతుందని, మే 16 నుండి 18 వ తేదీ వరకు ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పిస్తామని హామీ ఇచ్చి ఆ హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటను గాలికి వదిలేసారన్నారు. అలాగే కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు రాష్ట్రంలో ఉన్నటువంటి మిగతా 2 లో ...

ధాన్యం కొనుగోలులో అదనపు లక్ష్యాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల :

జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నుండి 30 వేల మెట్రిక్ టన్నులు అదనపు లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసతుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో వరి ధాన్యం కొనుగోలు చేయడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు సంఘాలు ప్రతినిధులు, రైతులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్, లేట్ ఖరీఫ్ రబీ సీజన్లుతో కలిపి 1లక్ష 80 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం దిగుబడులు వచ్చాయన్నారు. ప్రభుత్వం జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని అని చెప్పారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రైతుల నుండి 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రైతులు వద్ద 47 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నిల్వలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన వరి ధాన్యం పదివేల మెట్రిక్ టన్నుల రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలుతీసుకుంటా మని ఆయన చెప్పారు. గ్రామాలలో రైతు సేవా కేంద్రాలకు ముందుగా ధాన్యం తెచ్చిన రైతుల నుండి ముందుగా పంట కొనుగోలు చేయాలన్నారు. రాబోయే సీజన్‌లో 5204 బిపిటి రకం పంటలు సాగు చేసే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో ఖరీఫ్,లెట్ ఖరీఫ్ రబీతో కలిపి 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయవలసి ఉందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా మంత్రులతో కలిసి జిల్లాకు మరో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి అదనపు లక్ష్యాలను ఇవ్వవలసిందిగా కోరతామని ఆయన చెప్పారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : కొండపి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. మంగళవారం నాడు తూర్పునాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి దృష్ట్యా నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీరు అందించాలన్నారు. నియోజక వర్గంలో ఎంత నీరు అవసరం ఉంది, నీటి సరఫరాకు ఏమైనా సమస్యలున్నాయా అని సంబంధిత విషయాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

జేసీ మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రారంభం

బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : జెసి మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ తన రెండవ బ్రాంచిని ఒంగోలులో ప్రారంభించింది. అందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు మంగళవారం ఆవిష్కరించారు. కందుకూర్లో స్థాపించిన ఎనిమిది నెలలకే 70 మందికి పైగా ఉద్యోగాలు సాధించిన ఇన్స్టిట్యూట్ ఇనిస్టిట్యూట్ జెసి మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఒంగోలులో తన రెండవ బ్రాంచిని ప్రారంభించటం మంచి పరిణామమని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా విద్యార్థులకు కూడా ఉద్యోగాలు కల్పించాలని చెప్పు ఇన్స్టిట్యూట్ ఒంగోలులో ప్రారంభించి నందుకు యాజమాన్యాన్ని అభినందించడం జరిగినది. ఇన్స్టిట్యూట్ చైర్మన్ చిన్న మాట్లాడుతూ మెడికల్ కోడింగ్ ఇక్వెల్ టు సాఫ్ట్ వేర్ అన్నారు.అతి తక్కువ ఫీజు తో 100శాతం ప్లేస్మెంట్స్ కూడా కల్పిస్తున్న ఇన్స్టిట్యూట్ ఇది సిపిసి,సిసిఎస్ సర్టిఫికేషన్ ట్రైనింగ్ కూడా ఇస్తున్నామన్నారు.

ప్రకాశం జిల్లాలో దారుణం..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతల్లో ఒకరుగా ఉన్నారు. అతను మద్యంతో పాటు ఇతర వ్యాపారాలు కూడా ఉన్నాయి. వీరయ్య చౌదరిపై ఒక్కసారిగా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి చంపటంపై జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. జిల్లాలో వీరయ్య చౌదరి రాజకీయంగా అందరికీ సుపరిచితుడు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. సంతనూతలపాడు నియోజకవర్గంలో రాజకీయంగా కూడా తన సత్తాను చాటుకుంటున్నాడు ఈ నేపథ్యంలో వీరయ్య చౌదరిపై దాడి చేసి చంపటంపై అసలేం జరిగింది..? ఏమైంది ..?అనే దానిపై ఎవరికి అంతు పట్టడం లేదు. రాజకీయపరంగా హతమార్చారా ..? లేదా వ్యక్తిగత కారణాలవల్ల హతమార్చారా ..?అనేది అందరిలోనూ సందిగ్ధత నెలకొనే ఉంది.

పొగాకు రైతులకు అండగా ఉంటాం

వేలం కేంద్రాలను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ఉదయం ఒంగోలులోని పొగాకు వేలం కేంద్రాన్ని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయకుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోళ్ల గురించి బోర్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులు, ధరల గురించి రైతులు, రైతు సంఘ నాయకులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి విలేకరులతో మాట్లాడుతూ, ఎక్కువగా నో బిడ్లు వస్తున్నాయని దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కర్నాటకలో పొగాకు కొనుగోళ్లు ముగిశాయని ఈ నేపథ్యంలో ఇక్కడ కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. లో గ్రేడ్ ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నాయని ఈ విషయంలో రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యల తీసుకుంటామన్నారు. నో బిడ్డు, ధరల గురించి కొనుగోలుదారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో కూడా ధరలు లేని పరిస్థితుల్లో తమ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడిందన్నారు. ఇప్పుడు కూడా రైతుల నష్టపోకుండా అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

రాజ్యాంగంపై అవగాహనతోనే హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-ఒంగోలు : భారత రాజ్యాంగంపై అవగాహన తోని ప్రజలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటారని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. జూలై మాసంలో విద్యార్థులకు, యువతకు భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఓ పి డి ఆర్ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే వక్తృత్వము పోటీలకు జిల్లాలోని కొన్ని పాఠశాల విద్యార్థులను, యువతను సమయత్తం చేసేందుకు పలు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రవీంద్ర భారతి స్కూల్ ఉపాధ్యాయులు శ్రీను బృందం ఒంగోలులోని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి పలు పుస్తకాలను అందజేశారు. ఒంగోలులోని పివిఆర్ బాయ్స్ హై స్కూల్, పివిఆర్ జూనియర్ కాలేజ్, గౌతమ్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, నారాయణ బాయ్స్ జూనియర్ కాలేజ్, నారాయణ గర్ల్స్ జూనియర్ కాలేజ్ లలోని ఉపాధ్యాయులను, విద్యార్థు లను కలిసి సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక ప్రచురణ భారత రాజ్యాంగం కనీస అవగాహన, రాజ్యాంగ నిర్మాణ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 3 చారిత్రక ఉపన్యాసాలు, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ రచించిన భారత రాజ్యాంగ పీఠిక పుస్తకాల చెల్లను అందజేశారు.

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చెరుకుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు, నిర్వాహకులు జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.జిల్లా ఎస్పీ పాఠశాల విద్యార్థులు,నిర్వాహకులు ఏప్రిల్ 22 తేదీ వరల్డ్ ఎర్త్ డే పురస్కరించుకొని ప్రజలకు పర్యావరణ స్పృహ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరల్డ్ ఎర్త్ డేను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వాహకులు కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రజలకు గుర్తు చేసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమిపై కాలుష్య సమస్య తీవ్రంగా మారిపోయిందన్నారు. వాటి స్థానంలో త్వరగా భూమిలో కలిసిపోయే పదార్థాలతో తయారు చేసే కవర్లు, సంచులను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ఏడుకొండలు రెడ్డి,వందన శర్మ,సుభాష్ చంద్ర బోస్,శివ ప్రసాద్,ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తున్న తరుణంలో యువత ముందుండి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేసి చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రభుత్వాలు ఆలో చించాలన్నారు. ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో డిగ్రీలు చేతపట్టుకొని బయటకు వస్తున్నారే తప్ప, వారికి ఉద్యోగాలు మాత్రం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ జరుగు ఈ మహాసభలు వేదిక కాబోతున్నాయని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సుబ్బారావు, ఫ్రాన్సిస్, పూర్ణచంద్ర రాజు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరాహార దీక్ష

(మొదటిపేజీ తరువాయి)

మార్గమన్నారు. ప్రజలు ఆరోగ్యంగా జీవించేందుకు తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఆమరణ దీక్షకు మద్దతు తెలిపిన జై భీమ్‌రావ్ భారత్‌పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల హక్కులు సాధన కోసం రాజ్యాంగంలో రూపొందించిన చట్టాలను అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు,అధికారులు విఫలం చెందుతున్నారని ఆయన ఆరోపించారు.



- స్పందించిన అధికారులు... మున్సిపల్ కార్మికులతో చర్చలు

రేపల్లె పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ స్పందించి మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, కార్మికుల నాయకులతో చర్చలు జరిపారు. దీంతో సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందిస్తూ ఆయా సమస్యలను సత్వరం పరిష్కరించేం దుకు హామీనివ్వడంతో దీక్షలను విరమించారు.

ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్, కమీషనర్ సాంబశివరావు, యూనియన్ నాయకులకు తమకు మద్దతును తెలియజేసిన జై భీమ్‌రావ్ భారత్ పార్టీ ప్రతినిధులకు, పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సి.వి మోహనరావు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిరిశెట్టి శ్రీనివాసరావు,చొక్కాకుల శివశంకర్, ఎం.దుర్గారావు, కట్టా వెంకట నారాయణ, ఏసుబాబు, రాజ్యలక్ష్మి, ధనాల అరుణ, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా మార్కాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం. ఉపవిద్యాశాఖ అధికారి బి.శామ్యూల్ జాన్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పూర్వ విద్యార్థుల సహకారంతో అందరినీ సమన్వయం చేసుకుంటూ పాఠశాలలో విద్యార్థుల నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా తమ తమ పరిధిలోని గృహాలను సందర్శించి విద్యార్థుల తలిదండ్రులకు పాఠశాల వసతులు, వనరులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య ఇత్యాది అంశాలను వివరించి నమోదును పెంచాలని, ఒక టార్గెట్ ను ఏర్పాటు చేసుకుని సదరు టార్గెట్ ను అందిపుచ్చుకొనెలా కృషి చేయాలన్నారు. అలాగే తమ క్లస్టర్ పరిధిలోని అంగన్వాడీ ప్రాధమిక పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు నూరు శాతం పై తరగతులలో చదువుకొనసాగేలా, 100శాతం ట్రాన్సిషన్ జరిగేలా ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల వివరాలు సేకరించి ధ్రువీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మే నెలల్లో రిటైర్మెంట్ కానున్న మే నెలలో రిటైర్మెంట్ కానున్న మార్కాపురం ఉపవిద్యాశాఖ అధికారి బి.శామ్యూల్ జాన్ మరో ముఖ్య అతిథి ఒంగోలు ఉపవిద్యాశాఖ అధికారి ఎ.చంద్రమౌళీశ్వర్ మరియు ఏప్రిల్ మే నెలల్లో రిటైర్మెంట్ కానున్న ప్రధానోపాధ్యాయులు కె.కాశయ్య, కె.తిరుపతి రెడ్డి, డి.గురుస్వామి సుబ్రహ్మణ్యం. డి.వరలక్ష్మి తదితరులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా రెండోవ రోజు మంగళవారం శీలంవారిపల్లె గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు గ్రామంలోని రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించి, రోడ్లను, మురుగునీరు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామంలోని మురుగు నీరు కాలువలు లేకుండా చూడాలని మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీవిద్యా ఆధ్వర్యంలో నిర్వహించారు.

24న బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-కొమరోలు : అభయాంజనేయస్వామి దగ్గర ధ్వజస్తంభ ప్రతిష్ఠ పోలేరమ్మ పోతురాజు పెద్దమ్మతల్లి, పట్టాభిరామస్వామి నవమ వార్షికోత్సవం నూతన విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలకు సంబంధించి కొమరోలు మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో 24వ తేది ఉదయం 8 గంటల నుంచి బండపందెం పోటీలు నిర్వహించబడునని గ్రామ పెద్దలు తెలిపారు. మొదటి బహుమతి రూ.80 వేలు, రెండవ బహుమతి 60 వేలు, మూడవ బహుమతి 40 వేలు, నాల్గవ బహుమతి 30 వేలు, ఐదవ బహుమతి 20 వేలు, ఆరవ బహుమతి 10 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, సంబంధిత వివరాలకు 9666565113, 9948897581, 8919902046 నెంబర్లను సంప్రదించాలని, బండ పందెంలో పాల్గొనే ప్రతి ఎడ్ల జతకు రూ.5 వేలు కన్సులేషన్ బహుమతి ఇవ్వబడునని గ్రామ పెద్దలు, కార్యనిర్వాహకులు తెలిపారు.

వాట్సప్ మనమిత్ర సేవలపై అవగాహన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వాట్సప్ మనమిత్ర సేవలపై మంగళవారం ఉప్పుగుండూరు సచివాలయం సిబ్బంది గ్రామంలో అవగాహన కల్పించారు. వారు ఇంటింటికి తిరిగి సేవల తీరును వివరించారు. ప్రభుత్వం సూచించిన 955230 0009 నంబరును ప్రతి ఒక్కరు తమ మొబైల్లో సేవచేసుకోవాలన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు డాక్టర్ మొర్రి.పిచ్చయ్యకు ఆహ్వానం

విశాలాంధ్ర-గిద్దలూరు : ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి గోస్వామి కళ్యాణ మండపంలో మే నెల 11,12 తేదీల్లో రెండు రోజులపాటు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు నిర్వహించనున్నారు. శ్రీ శ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సంబరాలకు గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో పనిచేస్తున్న ప్రముఖ రాష్ట్ర ఉత్తమ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు ఆహ్వానం అందింది. ఈ బృహత్తరమైన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఈ లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు పలు ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం పాల్గొనడానికి అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళావేదిక సభ్యులకు పిచ్చయ్య ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధి హామీ పనులు ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర-వెలిగండ్ల: మండలంలోని రామ గోపాలపురం, రామ లింగాపురం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లలో అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలాజీ పాల్గొన్నారు.

ఘనంగా ఉప్పుగుండూరు పోలేరమ్మ తిరునాళ్లు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో వేయించిన శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్లు మహోత్సవము మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా పొట్టేళ్ల విద్యుత్ ప్రభలతో జరిగింది. పలు శతాబ్దాలుగా ఆనవాయితీగా కొనసాగుతూ వస్తున్న అమ్మవారి తిరునాళ్లు యాదవ సామాజిక వర్గానికి చెందిన వారి ఆధ్వర్యంలో సుమారు 16 విద్యుత్ ప్రభలతో గ్రామంలో జాతర నిర్వహించినట్లు పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సన్నాయి డప్పు వాయిద్యాలతో, వీర తాళ్ళ మోతలతో హుషారుగా నెలకొల్పే యువత నాట్యాలతో గ్రామ దేవత కొలుపులు అంగరంగ వైభవంగా జరిగాయి.

ఫిజియోథెరపీపై అవగాహన

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పర్యవేక్షణలో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కి చెందిన ఫిజియోథెరపీ డాక్టర్ వెంకటరమణ ఫిజియోథెరపీపై సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ అనేది శారీరక కదలికలను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సమస్యలను చికిత్స చేయడానికి, నివారించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి సచివాలయ సిబ్బంది ఫిజియోథెరపీ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొమరోలు : పక్షవాతానికి గురై తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న కొమరోలు మండలం దద్దవాడ పంచాయతీ కంకరవాణిపల్లి గ్రామం ఎస్సీ పాలెంకు చెందిన మట్టిమల్ల సుజాత కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని దద్దవాడ పంచాయతీలో కంకరవాణిపల్లి గ్రామం ఎస్సీ పాలెంకు చెందిన మట్టిమల్ల సుజాత పక్షవాతానికి గురై చాలా కాలంగా మంచానికి పరిమితమై ఉంది ఇటీవల కాలంలో వారి భర్త కాశయ్యకు కాలు విరగడంతో తీవ్రఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం అందించుకోలేక కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అమ్మ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులతో కలిసి మంగళవారం కంకరవాణిపల్లి గ్రామానికి వెళ్లి బాధితులకి గ్రామపెద్దల సమక్షంలో 10000 రూపాయలు నగదును అందజేశారు. మేరకు బాధిత కుటుంబ సభ్యులు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సెక్రటరీ పందన బోయిన భూపాల్ యాదవ్, మల్లికార్జున రెడ్డి,నారాయణ, బాలవేంకటరెడ్డి, కృష్ణ, కాసిరావు, నరసింహ, బాలసుబ్బయ్య, సుబ్బారాయుడు పీరయ్య పాల్గొన్నారు.

వ్యాధుల నియంత్రణ సదస్సు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని చిన్న దోర్నాల సచివాలయం, జమ్మి దోర్నాల గ్రామము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి నారెడ్ల మధుసూదనరావు ఆదేశాల మేరకు జమ్మి దోర్నాల గ్రామము నందు కీటక జనిత వ్యాధుల నియంత్రణ పద్ధతులు గురించి డాక్టరు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధుల నివారణకు ఇంట్లో మరియు పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని కూడా చెప్పారు. ఓ.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ నారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్ సి హెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు,హెల్త్ అసిస్టెంట్ భరత్ భూషణ్ , పి.ఎస్.భవిత, యం. ఎల్. హెచ్. పి., ఆశా కార్య కర్తలు పార్వతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, Daggubati Choudari (Old Name), S/o. D. Apparao R/O- D.No. 7-108/A, Yagnasala Peta, Karamchedu Village, Karamchedu Mandalam, Karamchedu, Bapatla. A.P.-522002.I Changed My Name to **Daggubati Choudary (New Name)** Hence forth I will be known as **DAGGUBATI CHOUDARY**

సెల్ టవర్ల బ్యాటరీ దొంగల అరెస్టు

ముండ్లమూరు ఎస్సై కమలాకర్

విశాలాంధ్ర-ముండ్లమూరు : సెల్ టవర్ల బ్యాటరీ దొంగలను అరెస్టు చేసినట్లు ముళ్ళమూరు ఎస్సై కే కమలాకర్ చెప్పారు. పోలీసులు తెలిపినవివరాల మేరకు మండలంలోని మారెళ్ళ గ్రామంలో ఈనెల 14వ తేదీ రాత్రి గ్రామ చివరన గల సెల్ టవర్లో ఉన్న 24 బ్యాటరీలను దొంగలు దొంగలించి పారిపోతుండగా సెల్ టవర్ ఉద్యోగి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాలతో దర్యాప్తు చేశారు. సోమవారం రాత్రి వేంపాడు సమీపంలోని బాపట్ల జిల్లా జె పంగులూరుకు చెందిన కారుమంచి కాసిం, ఇంకొల్లు మండలం గంగవరం గ్రామానికి చెందిన షేక్ జాన్ వలి, అదే గ్రామానికి చెందిన షేక్ జియాలుద్దీన్, మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన కాటూరి జాలయ్యలను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. దొంగలను విచారించగా చిన్నగంజాం, ఇంకొల్లు, పర్చూరు మండలంలోని గ్రామాలలో సెల్ టవర్ల బ్యాటరీలు దొంగిలినట్లు నిర్ధారించారు. వారి వద్ద నుండి నాలుగు లక్షల 40 వేల విలువగల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ప్రేమనిధి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జేసీ సర్క్యులర్ ప్రకారం పనులు

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేలు మన మిత్ర మరియు వివిధ రకాల సర్వేలను చేయమని స్థానిక ఎంపీడీవో ఆదేశించి ఉన్నారు. కానీ ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ ప్రకారము రెవిన్యూకు సంబంధము లేని సర్వేల నుండి మినహాయింపు ఇచ్చి ఉన్నారని ఇందు విషయమై స్థానిక ఎంపీడీవో కి మంగళవారం జాయింట్ కలెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ కాపీని జత చేసి సదరు సర్వేల నుండి మినహాయింపు ఇవ్వమని అర్జీ రూపంలో కోరి ఉన్నారు. ప్రస్తుతము రెవెన్యూ విధుల్లో నీటి పనులు రీ సర్వేలో విధులను నిర్వహిస్తున్నామని ఎంపీడీవో అర్జీని అందజేశారు.

కనిగిరిలో ఆల్ఫా విద్యార్థుల హవా

విశాలాంధ్ర - కనిగిరి: మంగళవారం విడుదల చేసిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో కనిగిరి లోని ఆల్ఫా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల యజమాన్యం తెలిపారు. బీఎస్సీ అగ్రికల్చర్ లో యం రిషిక రాణి యూనివర్సిటీ మొదటి ర్యాంక్ సాధించగా ఆవుల ఉమామహేశ్వరి రెండవ ర్యాంక్ సాధించారు. అలాగే బీఎస్సీ కంప్యూటర్ కోర్సులో బి.కళ్యాణి టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా ఎ.లక్ష్మీ ప్రసన్న రెండవ ర్యాంకు సాధించి అగ్రగామిగా నిలిచారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను ఆల్ఫా ఇన్స్టిట్యూషన్ చైర్మన్ జి.మాలకొండ రెడ్డి, చెంచులు, సమీర్, పాపిరెడ్డి, జ్యోతి, గని విద్యార్థులను అభినందించారు.

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురం పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ రమణమ్మ శ్రీశైల దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గోలమారి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో స్వామి హుండీ ఆదాయం 25 రోజులకు గాను 7 లక్షల 68 వేల 597రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు సహాయ సహకారాలు అందించిన శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి, సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాడ్‌కి అదేవిధంగా అన్ని శాఖల అధికారులు పట్టణ ప్రముఖులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థినిలకు ప్రోత్సాహ బహుమతులు

విశాలాంధ్ర-పామూరు : ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలలో కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో జిల్లా ప్రథమ, ద్వితీయ స్థానంలు పొందిన విద్యార్థినిలకు పామూరు మానవత సంస్థ అభినందనలు తెలిపింది. టీ.శ్రీదేవి ఎంపీసీలో 960 మార్కులను సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే డి.హేమశ్రీ ఎంపీసీ లో 952 మార్కులను సాధించి జిల్లాలో తృతీయ స్థానం పొందినది. మంగళవారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను పొందిన టి శ్రీదేవి, డీ హేమశ్రీ లను మానవత సంస్థ ఆధ్వర్యంలో అభినందించి 4 వేలు, 3 వేలు రూపాయల నగదు ప్రోత్సాహ బహుమతులుగా అందజేశారు. అలాగే 903 మార్కులు సాధించిన ఎం మాధురికి తోట రమేష్ ఒక వెయ్యి రూపాయలు ప్రోత్సహిక బహుమతిగా అందించారు.

ప్రజా ఉద్యమ నేత, నిస్వార్థ సేవకుడు హనీఫ్

సీపీఐ నేత వై.రవీంద్ర బాబు

విశాలాంధ్ర - కనిగిరి : తాను నమ్మిన కమ్యునిస్టు సిద్ధాంతాల కోసం.. తుది శ్వాసవరకు పనిచేసిన ప్రజా ఉద్యమనేత.. నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ అని జిల్లా కార్యదర్శి సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు. కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ 34వ వర్ధంతి వేడుకలను మంగళవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక 10వ వార్డులోని హనీఫ్ స్థూపం వద్ద డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మేజర్ గ్రామ పంచాయతికి ఉప సర్పంచ్‌గా 20 ఏళ్లు పనిచేసిన.. హనీఫ్ ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారన్నారు. తన హాయంలో చేసిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నేటికి పట్టణంలో ఆనవాళ్లుగా ఉన్నాయని గుర్తు చేశారు. ఎన్ని పత్రిళ్లు వచ్చిన..ఎన్ని బెదిరింపులు చేసినా.. ఎందరో ప్రలోభాలు పెట్టినా.. తలవొగ్గక కడ శ్వాస వరకు కమ్యునిస్టుగానే జీవించిన హనీఫ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య, టెలికాం అడ్వయిజరీ కమిటీ మెంబర్ పీర్ల మస్తాన్‌వలి, న్యాయవాది ఎస్‌డీ షాహీద్ లు మాట్లాడుతూ కమ్యునిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ హనీఫ్ చేసిన పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తి

దాయకమన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్, రైతు సంఘం మండల కార్యదర్శి గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ పవన్ కళ్యాణ్‌లు మాట్లాడుతూ కామ్రేడ్ హనీఫ్ కార్మిక నేతగా, రైతు, కూలి నేతగా ప్రజా పక్షాన అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. దున్నేవాడికే భూమి నినాదంతో కనిగిరి, పీసీపల్లి, సీఎస్‌పురం, మండలాల్లో అనేక భూ పోరాటాలు చేశారన్నారు. భూ ఉద్యమాలతో 3 వేల ఎకరాలను పేదలకు పంచేందుకు హనీఫ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. సాగర్ కుడికాలువ సాధన, కనిగిరికి వెలిగొండ జలాలల సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో హనీఫ్ క్రియాశీలకంగా పనిచేశారన్నారు. కనిగిరి తాలుకాలో కమ్యునిస్టు పార్టీ బలోపేతంకు, గ్రామ గ్రామన కమ్యునిస్టు శాఖల ఏర్పాటుకు హనీఫ్ అహర్నిశలు కృషి చేశారని కీర్తించారు. నేటి తరం యువతకు హనీఫ్ జీవితం ఆదర్శనీయమన్నారు. తొలుత సీనియర్ నాయకులు ఎస్‌డీ షౌకత్ అలీ జెండాను ఆవిష్కరించారు.

పలు సేవాహిత కార్యక్రమాలు : హనీఫ్ వర్ధంతి వేడుకల సందర్భంగా వారి కుటుంబసభ్యులు, పలు సేవాహిత కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపల్ కార్మికులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ, అల్పాహారం ఏర్పాటు, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, మాజీ కౌన్సిలర్లు ఎస్‌డీ జిలాని, సయ్యద్ నాయబ్ రసూల్, మదర్ థెరిస్సా సేవా సమితి నాయకులు పసుపులేటి అరుణోదర్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, పచ్చవ శేఖర్, ఎల్ఐసీ నారాయణ, చెరుకూరి చిన కాశయ్య, ద్రోణాదుల చెంచులు, పఠాన్ ఖాదర్ ఖాన్, ఎస్‌డీ మౌలాలి, సీపీఐ, ఏఐటీయూసి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, రైతు, కూలి సంఘాల నాయకులు సయ్యద్ మౌలాలి, అమ్రుల్లా, సయ్యద్ షరీఫ్, సయ్యద్ ఖాదర్ మస్తాన్, సిద్దిక్ బాబు, సాదు శ్రీనివాసులు, నాసర్, అశోక్, అర్షద్, పుట్టా సుబ్బారావు, మాచపల్లి పూర్ణచంద్ర రాజు, గూడూరి సురేష్, మీరావలి, కనమర్ల కృష్ణారెడ్డి, ఇమాం హుస్సేన్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే ప్రజా మన్ననలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : విధి నిర్వహణలో ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తే ప్రజా మన్ననలు పొందుతారని ఎంఈఓ(2) కే వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఉమామహేశ్వర పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి శ్రీనివాసరావు అధ్యక్షతన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ(2) కె.వెంకటేశ్వర్లు హాజరైనారు. ఆయన మాట్లాడుతూ నిమ్మగడ్డ

వెంకటేశ్వర్లు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థులకు మంచి విద్యను అందించి ప్రతిభావంతులను చేశారని అన్నారు. తోటి ఉపాధ్యాయులతో కలిసిమెలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. అనంతరం నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు వారి సతీమణి కనక శైలజను పూలమాలలతో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కష్టజీవులకు అండ సీపీఐ

విశాలాంధ్ర-మార్కాపురం : అట్టడుగు వర్గాలకు, కష్టజీవులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజిలేని పోరాటాలను కొనసాగిస్తున్న పార్టీ సీపీఐ అని నియోజకవర్గ ఆ పార్టీ కార్యదర్శి అందె నాసరయ్య అన్నారు. ఆ పార్టీ కోయ శాఖ మహాసభ మంగళవారం స్థానిక పూల సుబ్బయ్య కాలనీలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నాసరయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో కార్మిక, కర్షక, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సీపీఐ అనేక దశాబ్దాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. పట్టణంలో పూల సుబ్బయ్య కాలనీ, బీసీ కాలనీ, బాపూజీ తదితర ప్రాంతాల్లో కాలనీలు ఏర్పాటులో సిపిఐ కృషి ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు. జులైలో దర్శిలో జరుగు జిల్లా మహాసభ,ఆగస్టులో ఒంగోలులో జరుగు రాష్ట్ర పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న 32 కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్న ఏఐటియుసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆశయాలను, లక్ష్యాలను ప్రజలకు తీసుకెళ్లాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని, సభ్యత్వాన్ని పెంపొందించాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మహాసభకు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కే కాసిం మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ పట్టణంలో 35 వార్డుల్లో పార్టీ శాఖలను విస్తరించాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ మహాసభలో పార్టీ నాయకులు ఈ నరసింహ, జి అల్లూరయ్య, డి అల్లూరయ్య, సిద్దాంతి పెద్దన్న, వెంకటయ్య, మేస్త్రి జి అల్లూరయ్య లు పాల్గొన్నారు.

గోపిరాజుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

– వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ

విశాలాంధ్ర - అద్దంకి : బల్లికురవ మండలం సోషల్ మీడియా కన్వీనర్ గోపిరాజు యాదవపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. అద్దంకి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపిరాజు యాదవ్ ను మంగళవారం మెరుగు నాగార్జున పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపిరాజుపై దాడి చేసిన వారిపై ఇంతవరకు ఎందుకు కేసు నమోదు చేయ లేదని పోలీస్ అధికారులను సూటిగా ప్రశ్నిం చారు. టిడిపి అధికారంలోకి వచ్చి పదినెలల కాల ంలో వైసిపి కార్యకర్తలపై అఘాయి త్యాలకు స్టేషన్ కు పిలిపించి బెదిరింపు లకు పాల్పడు తున్నార న్నారు. దీనిపై జిల్లా ఎస్పీతో మాట్లాడినట్టు తెలి పారు. ఇలాంటి సంఘటనలు అద్దంకి నియోజక వర్గంలో పునరా వృత్తం కాకుండా దోషులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. లేదంటే నియోజక వర్గంలో ఉద్యమాలు చేపడతామన్నారు. దాడికి గురైనయాదవకు వైసిపి అండగా ఉంటుందన్నారు.

చిట్టీల పేరుతో మోసగించిన నిర్వాహకులు అరెస్ట్

విశాలాంధ్ర - రేపల్లె : చిట్టీలు పేరుతో ప్రజలను మోసగించి రూ.1.70 కోట్లు ఘరానా మోసం చేసిన నిర్వా హకులను మంగళవారం రేపల్లె పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పట్టణ సీఐ మల్లికార్జునరావు తన కార్యాల యంలో మాట్లాడుతూ పట్టణంలోని మూడో వార్డుకు చెందిన ఉల్లంగుల రమణ, ఉల్లంగుల రత్తయ్యలు అతి తక్కువ కాలంలో సులువుగా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో సుమారు ఐదు సంవత్సరముల నుండి చీటీ పాటలు వేస్తూ గత రెండు సంవత్సరాల నుండి సభ్యులకు పాట పాడినా డబ్బులు ఇవ్వకుండా రూ.ఒక కోటి 70 లక్షలు చిట్టీ పాట దారులకు ఇవ్వకుండా మోసగించినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు సీఐ తెలిపారు. పట్టణంలోని మూడో వార్డుకు చెందిన వీసం మల్లేశ్వరి,మరి కొంత మంది బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఉల్లం గుల రమణ, రత్తయ్య అనే ఇరువు రిని వారి ఇంటి వద్ద ఎస్సై రాజశేఖర్ తమ సిబ్బందితో వెళ్లి అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు సూచనల మేరకు ముద్దాయిలను అరెస్ట్ చేసి హాజరు పరుస్తున్నట్లు సీఐ తెలిపారు.ఎవరైనా అనధికా రికంగా చిట్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఎస్సై రాజశేఖర్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ అందజేత

విశాలాంధ్ర - పర్చూరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశా లలో వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసిన బాలికలకు సర్టిఫికేట్లు అందించామని ప్రిన్సి పల్ విశ్వరాణి తెలిపారు. మండ లంలోని నాగులపాలెంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం సర్టిఫికేట్లు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యూటీ అండ్ విల్ నెస్‌పై శిక్షణ పూర్తి చేసిన బాలికలు భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, టీచర్స్, విద్యార్థులు ఉన్నారు.

కాలువలో పడ్డ బస్సు

- ప్రయాణికులు క్షేమం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : తెనాలి నుండి నగరం వయా చెరుకుపల్లి వెళు తున్న ఆర్టీసీ బస్సు సోమవారం రాత్రి పది గంటల ప్రాంతంలో మధు టింబర్ డిపో దగ్గరలోని కాలువలో ప్రమాదవ శాత్తు పడిపోయింది.ప్రమాద సమయ ంలో బస్సులో ఏడుగురు ప్రయాణికులు ఉన్నారు.చిన్న చిన్న గాయాలు మినహా ఎవరికి ఎటువంటి ప్రమాదము సంభవి ంచలేదు.డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానిక కారణమని కొందరు చెబుతున్నారు. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి బస్సు కాలువలో పడినట్లు డ్రైవర్ రవికుమార్ కండక్టర్ భాష తెలిపారు.ఏది ఏమైనా ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి తీసుకున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై విచారణ చేసి క్రేన్ సాయంతో బస్సును రోడ్డుపైకి తీసుకువచ్చారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర- పర్చూరు : గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ సుభద్ర తెలిపారు.పోషణ పక్వాడా ఉత్సవాల్లో ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు పర్చూరు ప్రాజెక్ట్ స్థాయి కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో సీమంతాలు, అన్నప్రాసనలు, ఫుడ్‌స్టాల్ ఏర్పాటు చేయడమైనది. సిడిపిఓ సుభద్ర మాట్లా డుతూ గ్రామాల్లో దొరికే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి అనే అంశాలను కార్యకర్తలు అందరూ గ్రామాల్లో తలు లకు విస్తృతంగా తెలియజేయాలని తెలిపారు. ఏపీఎం రామకృష్ణ మాట్లా డుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలు ఎంతో ఓర్పు, సహ నంతో చిన్నపిల్లలను సంరక్షిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

150 మందికి దంత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండ లంలోని అనంత వరం గ్రామంలో 150 మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామ టిడిపి నాయకులు గుదే తారక రామా రావు, కొరటాల వంశీకృష్ణ సౌజన్య ంతో సిబార్ దంత వైద్యశాలకు చెందిన బిడిఎస్ 4వ సంవత్సరం విద్యార్థినులు 10 మంది పీజీ విద్యార్థులు ముగ్గురు, కాలేజి ప్రొఫెసర్లు దేవకి, రాజ శేఖర్‌లతో ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. దంతాలు కదిలి ఇబ్బందులు పడుతున్న వారికి, చికిత్స అందజేశారు. అవసరమయిన వారికి టూత్‌పేస్టులు, మౌత్‌వాష్‌లు మందులు అందించారు. తీవ్ర దంత సమస్యలు ఉన్న వారికి 50 శాతం రాయితీతో దంత వైద్య కళాశాలలో చికిత్స తీసుకునేందుకు కార్డులు అందించారు. ప్రొఫెసర్లు గ్రామస్థు లకు దంతాలపై తీసుకోవాల్సిన పంటి జాగ్రత్తలు గురించి వివరించారు. ఉద యం రాత్రి బ్రష్ చేయడంతో పాటు ఆహారం తీసుకున్న తరు వాత ప్రతిసారి నీటితో పుక్కిలించాలని,మంచి ఆహారం పాలు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, రావి శ్రీనివాస రావు, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక బాలికల ఉన్న పాఠశా లకు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ అధ్య క్షుడు తోకల కృష్ణమోహన్ కుమా రుడైన తరుణ్ పుట్టినరోజు సంద ర్భంగా వాటర్ కూలర్ బహూకరి ంచారు. విద్యార్థినులకు భోజనాలు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో అధ్యక్షుడు కృష్ణమోహన్ మాట్లా డుతూ రోటరీ సంస్థ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులను భవిష్య త్తులో కూడా ఇదేవిధంగా సహాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు నాగభైరు శ్రీనివాస రావు, పంబిసదా నందరెడ్డి, కోటాశ్రీనివాసరావు, కారు మూడి సుబ్బారెడ్డి, దూలిపల్లి సత్యనారాయణ, పోలిశెట్టి చంద్రశేఖరరావు, కాల్వ సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అవని, పూర్వపు ప్రధానోపాధ్యాయిని పార్వతి, పాఠశాల విద్యార్థినులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

4వ వార్డు టీడీపీ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని నాలుగో వార్డ్ టిడిపి వార్డు కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాచ బత్తుని శ్రీనివాసరావును టీడీపీ నాయకులు శివ ప్రసాద్ ఘనంగా సత్కరించి అభినందించారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకు న్నందుకు శివప్రసాద్ కమిటీ సభ్యులను ప్రత్యేక ంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ టిడిపి అధ్యక్షులు గోగినేని పట్టాభి రామారావు, సీనియర్ నాయకులు జీవీ నాగేశ్వరరావు,వార్డు కమిటీ అధ్యక్షులు ఎన్.వి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎం.బసవ పున్నయ్య, ప్రధాన కార్యదర్శి రాచబత్తుని శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కామరాజు గడ్డసుబ్బారావు, జడలపద్మ, సహాయ కార్యదర్శిగా మాచర్ల ఫణి కుమార్, మాచర్ల రాంబాబు, ఓలంగుంట సీతారామస్వామి, మునగాల ఉషారాణి, కోశాధికారి పోతార్లంక లక్ష్మీ ప్రసన్నలు పాల్గొన్నారు.

భూమిని కాపాడుకోవడం అందరి బాధ్యత

విశాలాంధ్ర - చెరుకుపల్లి : సకల జీవరాశికి ఆధార భూతమైన భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ పయనం ఏడుకొండల రెడ్డి అన్నారు.జాతీయ భూమి దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థు లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సాంకేతిక రంగంతో భూమి,గాలి, నీరు కలుషితమయ్యాయన్నారు. రాబోయే తరాలకు చక్కని ప్రకృతిని అందించటం మన బాధ్యత అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని తద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు. సాంకేతికంగా ఎంత అభివృద్ధిని సాధించినప్పటికీ ప్రకృతిని కాపాడాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీనివాస్, క్లోరి, దేవి, హనుమంతు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - రేపల్లె : మండలం లోని పెను ముడి పుష్కర ఘాటు కృష్ణానదిలో గుర్తుతెలి యని వృద్ధురాలు సుమారు (65) మృతదేహం మంగళవారం లభించినట్లు పట్టణ సీఐ మల్లికా ర్జునరావు తెలిపారు. గ్రామ విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

విశాలాంధ్ర - పర్చూరు : ప్రకృతి వ్యవసాయంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్‌రావు తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం వ్యవసాయశాఖ, వెలుగు కార్యాలయ సిబ్బం దితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన లాభాలు, రసాయన వ్యవసాయం వలన కలిగే అనర్థాలు గురించి తెలియజేశారు. దీని వలన కొంత వరకు కుటుంబం ఖర్చులు తగ్గుతాయని తెలియజేశారు. ఆదర్శ రైతులను శాలువతో ఘనంగా వ్యవసాయ అధికారులు సత్కరించారు. మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్‌రెడ్డి, వెలుగు ఏపీఎం రామకృష్ణ, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - అద్దంకి : పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని చీరాల డిప్యూటీ డిఇఓ గంగాధర్ అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ భూమి దినోత్సవాన్ని నిర్వహించారు.పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భూమి ఆరోగ్యంగా ఉన్నప్పుడే మను షులు ఆరోగ్యంగా ఉంటారని ఎంఈఓ సుధాకర్ అన్నారు. పాఠశాల హెచ్ఎం పి.గంగాధర్, సిఆర్పి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com బుధవారం 23 । ఏప్రిల్ । 2025

23న ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-రేపల్లె : బార్ అసోసియేషన్ సభ్యుడు దివంగత అడుసుమిల్లి ప్రభాకరరావు (రెడ్‌క్రాస్) జ్ఞాపకార్థం, బార్ అసోసియేషన్ ఆఫ్‌రేపల్లె, ఇండి యన్ రెడ్‌క్రాస్ సొసైటీ రేపల్లె వారి ఆధ్వర్యంలో రేపల్లె బార్ అసోసియేషన్ హాలులో ఫోకస్ ఐ హాస్పటల్ సహకారంతో ఐ క్యాంప్ ఈనెల 23వ తేదీ బుధవారం నిర్వహించబడుతుందని బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ గరిగి పాటి వెంకట గిరిధర్ తెలిపారు. న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు, న్యాయవాద గుమాస్తాలు, కోర్టు సిబ్బంది ఉచితంగా కంటి పరీక్షలు చేయిం చుకొని, అవసరమైన వారు కళ్ళద్దాలను 50 శాతం రాయితీ ద్వారా తీసుకొ నగలరన్నారు. బీపీ, షుగర్‌టెస్ట్‌లు కూడా ఉచితంగా చేయబడునన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా వెంకట గిరిధర్ విజ్ఞప్తి చేశారు.

ఎంపీడీవో ఉపాధి హామీ పనుల తనిఖీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఉపాధి హామీ పథకం కింద పనులకు వచ్చే కూలీలు తమ వెంట జాబ్ కార్డులు, పని ముట్లు తప్పక తెచ్చుకోవాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి సూచించారు.మండలంలోని బొర్రావారి పాలెం, కూచినపూడి గ్రామాలలో జరుగుతున్న ఎంజీఎన్‌ఆర్‌ఇజీఎస్ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం ఎంపీడీవో ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పని వివరాలు,కూలీల హాజరు రికార్డులను ఎంపీడీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. వేసవి కాలం దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉన్నందున కూలీలు తమ వెంట మజ్జిగ లేక మంచి నీరును తెచ్చుకోవాలని సూచించారు.గ్రామాల్లో ఇంకా ఎవరికైనా జాబ్ కార్డు లేని వారు ఉంటే స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్‌కు తమ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పోస్టల్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు అందిస్తే జాబ్ కార్డుకు దరఖాస్తు చేస్తారని చెప్పారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు జాఫర్, మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ మురళి ఉన్నారు.

నిలిచిన రీ-సర్వే ప్రారంభం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని ముత్తుపల్లి గ్రామంలో జరుగు తున్న రీ-సర్వే ప్రక్రియలో భాగంగా సుమారు 102 ఎకరాల భూముల రైతులు అభ్యంతరం తెలపడంతో గ్రౌండ్ ట్రూథింగ్ చేయకుండా ఆపారు. దీంతో రీ-సర్వే ప్రక్రియ ఆగిపోవడంతో మంగళవారం రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి ముత్తుపల్లి గ్రామాన్ని సందర్శించి రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో సమస్యకు సంబంధించి ఆర్డీఓ చర్చించి గ్రౌండ్ ట్రూథింగ్ చేయుటకు రైతులను ఒప్పించి రీసర్వే ప్రక్రియను ప్రారంభింపజేశారు. మండల సర్వేయర్ విజయచార్లెస్, వీఆర్వోలు వేణు, పవన్, గ్రామ సర్వేర్లు పాల్గొన్నారు.

‘ అభివృద్ధే నా లక్ష్యం..ప్రజల అభీష్టమే నా మార్గం’

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అభివృద్ధే నా లక్ష్యమని ప్రజల అభీష్టమే నా మార్గంమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మంగళ వారం మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 3వ వార్డులో పర్యటించి,ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి,పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగు నీటి కాలువలు డ్రైనేజీ వ్యవస్థ కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు చేయాలని అధికారులకి ఆదేశించారు.డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని, తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారు లతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్ట మైన ఆదేశాలు ఇచ్చారు. బాపట్ల పట్టణ మున్సి పల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

25 వరకు అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తుల గడువు పొడిగింపు

విశాలాంధ్ర - బాపట్ల : అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తుల గడువు ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారత రక్షణ శాఖ వివిధ దళాల రిక్రూట్మెంట్లో నూతనంగా ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకంలో భాగంగా ఆర్మీలో ఉద్యోగాల ప్రక టన జారీ అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అగ్ని జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్,స్టోర్ కీపర్ టెక్నికల్ అగ్ని వీర్ ట్రేడ్స్‌మేన్ విభాగాలలో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నా యని అర్హులైన యువత నుండి ఆన్లైన్ ద్వారా దర ఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగ నియామకమునకు రాత పరీక్షను ఆన్‌లైన్ ద్వారా జూన్ 2025న నిర్వహించడం జరుగుతుందని, తెలుగు భాషతో పాటు 13 భాషల్లో పరీక్ష నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసక్తిగల యువకులు 25 ఏప్రిల్ 2025వ తేదీ లోపు www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నియామక వివరాలనుపై వెబ్సైట్‌లో తెలుసుకోవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని యువత తమ భవితకు మార్గం సులభం చేసుకోవాలని,ఈ నియా మకం పారదర్శకంగా జరుగుతుందని, కేవలం ప్రతిభ, మార్కుల ప్రాధాన్యత మేరకే నియామకం జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తుల మాటలు వినవద్దని ఆయన కోరారు.

గజవల్లికి ఘన సన్మానం

విశాలాంధ్ర-చీరాల రూరల్ : చీరాల పట్టణ 9వ వార్డులోని చర్చిలో చీరాల పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావుకు ఘన సన్మానం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాస్టర్లకు నెలకు రూ.5 వేల వేతనం ఇస్తున్నదన్నారు.గత నెలల బకాయిలను కూడా ఇస్తున్నదన్నారు. అందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. జీ రమేష్‌బాబు, రవి కుమార్, విజయ్, పాస్టర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి ఎన్నికల బూత్ స్థాయి అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో నియోజకవర్గస్థాయి ఎన్నికల బూత్ స్థాయి అధికారులకు బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, బాపట్ల తహసీల్దార్ షేక్ సలీమా, కర్లపాలెం తహసీల్దార్ సుందరమ్మ, పిట్టలవాని పాలెం తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకలలో పాల్గొన్న తాండ్ర సాంబశివరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో జిల్లా సీనియర్ మాజీ సైనికులు హానరరీ కెప్టెన్ షేక్ అల్లావుద్దీన్ కుమారుడు షేక్ ఫిరోజుద్దీన్ అబ్దుల్ సబీనల వివాహ రిసెప్షన్ వేడుకలలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని వధూ వరులకి శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల కమ్మ కళ్యాణ మండపంలో బాపట్ల ప్రముఖులు సీనియర్ రాజకీయ నాయకులు చేజర్ల నారాయణ రెడ్డి కుమారుడు విష్ణు వర్ధన్ రెడ్డి నవ్యతేజశ్రీల వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని వధూవరులను వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎస్‌టియు ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పీవీ నాగరాజు,బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషారెడ్డి, మాజీ సైనికులు అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ, సీనియర్ మాజీ సైనికులు బావుజీ పాలెం సర్పంచ్ నజీర్,ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు తోట దుర్గారావు, సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి.కృష్ణారావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, మిరియాల సుబ్బారావు, విశ్వనాథ్, రఘు, బొడ్డు అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలను తొలగించవద్దు

- వలపర్లలో విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని వలపర్ల గ్రామంలో గల ఉర్దూ పాఠశాలను తొలగిస్తున్నారంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో పాఠశాల విద్యార్థులు స్థానికులతో కలిసి మంగళవారం గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాలికల తల్లిదండ్రులు విలేకరులతో మాట్లాడుతూ ఒకపక్క అధికారులు,పాలకులు బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నామంటూ ప్రచారాలు చేస్తూ మరొకపక్క బాలికలు ఎక్కువగా అభ్యసిస్తున్న ఉర్దూ పాఠశాలను తొలగి ంచటం ఏమిటని వారు ప్రశ్నించారు.గత మూడు దశాబ్దాలుగా గ్రామంలో ఉన్న ఉర్దూ పాఠశాలను అభివృద్ధి పరుస్తున్నామంటూ తొలగించడం, ఉపా ధ్యాయులను తగ్గించడం అన్యాయమని మా పాఠశాలను యధాస్థితిలో కొనసాగించాలని వారు కోరుతున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

కూటమి ప్రభుత్వంలో విద్యకు ప్రాముఖ్యత

విశాలాంధ్ర-చీరాల రూరల్ : కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజకవర్గంలోని వేటపాలెంలో సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నూతనంగా నిర్మించిన బాత్ రూమ్స్, వాష్ రూమ్స్ నిర్మాణాలను ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ రావు, పొగడదండ రవికుమార్, నాసిక వీరభద్రయ్య, వెంకటరావు, పూర్ణ, బాలచంద్ర, బాలకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం : వేసవి కాలం ప్రారంభమై ఎండలు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేటపాలెం సెంటర్‌లో చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మెరుగైన వృద్ధి

విశాలాంధ్ర - కొరిశపాడు : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం మంగళవారం అద్దంకి డివిజన్ వ్యవసాయ అధికారి ధనరాజ్ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు రావల్సిన అవసరం ఎంతో ప్రాముఖ్యమైందన్నారు.ఏపిఎం మాణిక్యరావు మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో ప్రధాన పోషించాలని రైతులకి అన్ని విషయాల పై అవగాహన ఉండాలన్నారు. కొరిశపాడు మండలం వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 గురించి మరియు పిఎండిఎస్ ఆవశ్యకత గురించి వివరించారు.ప్రతి రైతు తన పొలంలో పిఎండిఎస్ వేయడం ద్వారా భూమి బాగుపడుతుందని ఆర్‌ఎస్‌కెలు, ఏబిసి ఎన్‌ఎఫ్ సిబ్బంది కలిసి ఈ ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఆదర్శ రైతులు ఈమెని కృష్ణారెడ్డికి సమావేశంలో సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో నేలతల్లి వీడియో పిఎండిఎస్ గురించి దృశ్య రూపంలో వివరించారు. ఎంఏఓ పీ.కోటేశ్వ రరావు కొరిశపాడు మండల ఏపిఎం మాణిక్యరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు వివో అధ్యక్షులు, వివో ఏలు, ఏఈ ఓలు, విఏఏలు, డిపిఎంయు, ఏపీ డీఎం బాపట్ల జిల్లా జె.మోహన్, ఎన్‌ఎఫ్ఏ రవికుమార్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

- రైతులను మోసం చేసిన ఐటీసీజీపీఐ కంపెనీలు
- ప్రభుత్వమే నిధులు కేటాయించి కొనుగోలు చేయాలి
- రైతు సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుచేసిన బర్లీ పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతు కౌలు రైతు సంఘాల నాయకులు మంగళవారం మండలంలోని ఉప్పుగుండూరు, ఒమ్మెవరం, కండ్లగుంట, నాగులుప్పలపాడు తదితర గ్రామాల్లో పర్యటించి బర్లీ పొగాకు రైతుల సమస్యలు తెలుసుకున్నారు ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె జయంతిబాబు మాట్లాడుతూ గతేడాది పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో అత్యధికంగా రైతాంగం ఎక్కువమంది కౌలుకు తీసుకొని బర్లీ పొగాకు సాగుచేపట్టారు. దిగుబడులు తగ్గడంతో పాటు ధరలు కూడ పతనమవడంతో నష్టాల బాటపట్టారన్నారు. ఏరైతును పలకరించిన కన్నీరు పర్యంతమవుతునారని ఆవేదన వ్యక్తం చేసారు. పంటంతా ఇళ్ళకు చేరింది కొనుగోళ్ళులేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఐటీసీజీపీఐ కంపెనీలు రైతులను ప్రోత్సహించి బర్లీ పొగాకు సాగు చేయించారు. తీరా కొనుగోలుసమయానికి నాణ్యత లేదని అధికంగా ఉత్పత్తి ఉందని కుంటు సాకులు చెప్పుచూ రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైన ప్రభుత్వం పునరాలో చించి రైతులకు గిట్టుబాటు అందేలా కంపెనీల ద్వార కొను గోలు చేయించాలన్నారు లేనిచో ప్రభుత్వమే నిదులు కేటియించి రైతులవద్ద ఉన్న బర్లీ పొగాకు మొత్తం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. లేనిచో కౌలు రైతులందరిని సమీకరించి చేపట్టే ఆందోళనకు ప్రభుత్వమే భాధ్యత వహించ వలసి ఉంటుందని హెచ్చరించారు. కౌలురైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి శ్రీకాంత్ రైతులు కొప్పర్తి సాంబయ్య,గద్దె సుబ్బారావు, పాలపర్తి శ్రీను, యోనా, బెల్లం శ్రీను, గోగినేని రవిచంద్ర, ప్రతాప్, అత్తంటి సురేష్, క్రాంతి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు దారి భూములు పరిశీలించిన జేసీ

భూములు అన్యాక్రాంతం కాకుండా చూస్తాం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రకాశం జిల్లా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం యొక్క భూములు అన్యా క్రాంతం అవుతున్నాయి అన్న వార్త కథనాలు నేపథ్య లో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి, ఐఏఎస్, రెవి న్యూ డివిజనల్ అధికారి ఒంగోలు, తహసీల్దార్, సంతనూతలపాడు, సర్వే, భూ రికార్డుల శాఖకు సంబంధించిన అధికారులు సదరు డైరీ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం భూములను అత్యవసరంగా సర్వే చేసి వాటి హద్దులను, హద్దురాళ్ళను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. కొంతమంది తమకు పేర్నమిట్ట సర్వే నెంబర్ 140లో ఇంటి ఎలివేషన్ నివే శన స్థలాలను రిజిస్టర్ డాక్యుమెంట్లు ద్వారా కొనుగోలు చేశామని జాయింట్ కలెక్టర్‌ని సంప్రదించగా వారి డాక్యుమెంట్లను తీసుకొని పరిశీలించి తగు చర్యలను తీసుకోవాల్సిందిగా హాజరైన అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి డోలా

విశాలాంధ్ర-ఒంగోలు : యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో యానాది సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రిమిటివ్ ట్రైబల్ జాబితాలో తమను చేర్చాలని కోరారు. జనాభా దామాషా ప్రాతిపదికన చట్టసభల్లో యానాది సామాజిక వర్గానికి ప్రాధాన్యతివ్వాలని కోరారు. ఈ మేరకు వారు మంత్రికి వినతి పత్రం అందజేశారు. మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, యానాది సామాజిక వర్గానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. వీరి సీఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ లోనులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎస్సీ బీసీ కార్పొరేషన్ లోన్లపై అవగాహన సదస్సు మంగళవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావే శానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ లోన్లు ఏ విధముగా పొందాలి ఈ లోన్లు ద్వారా అభివృద్ధి పరుచుకొని కుటుంబాలు ముందుకు సాగాలని అన్నారు. గ్రామ పెద్దలు పంచాయతీ కార్యదర్శులు రుణం కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వడదెబ్బ పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : వేసవిలో ఎండలో తీవ్రంగా ఉన్నందున ప్రజలు ఎండలో తిరిగినట్లయితే వడ దెబ్బ తగిలే అవకాశం ఉంటుందని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వడదెబ్బపై సిబ్బందితో సమా వేశం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది మీ పరిధిలోని గ్రామాలలో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా సిబ్బందికి సిబిటివి అనే టీబీ వ్యాధి గురించి, టెస్టింగ్ దుస్తులను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వేసవిలో కనీసం మూడు లీటర్ల నుండి ఐదు లీటర్ల వరకు నీళ్లు తాగాలన్నారు. వేసవిలో కూలీలు రైతులు పొలాలకు వెళ్లే సమయంలో ఓఆర్ఎస్ పొడిని నీళ్లలో కలుపుకొని తాగాలని, లేదా మజ్జిగ, నీళ్ల వెంట తీసుకువెళ్లాలని, ఎండలో తిరిగే సమయంలో మీ దగ్గర తలపాగ లేదా గొడుగు ఉండాలని ఆయన సూచించారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి డి వెంకటరావు, హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏ అంజమ్మ, ఏఎన్ఎం, ఆషాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పని దినాలు పెంచాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : అన్ని గ్రామాలలోని ఉపాధి హామీ కూలీ లకు సక్రమంగా పని దినాలు కల్పించాలని ఉపాధి ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడి బి బసవ సుబ్బారావు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం సంతనూతలపాడు చీమకుర్తి మండలాల ఎన్ఆర్ ఈ జీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఏపీవో వాసంతి అధ్యక్షత వహించారు. ఈ 6500 మంది కూలీలు టార్గెట్ కాగా సంతనూతలపాడు చీమకుర్తి మండలలో 4700 మంది కూలీలు పనిచేస్తు న్నారన్నారు. టార్గెట్ ప్రకారం ఆయా మండలాల్లో జరిగే ఉపాధి కూలీల పని దినాలు సంఖ్యను పెంచాలన్నారు. కూలీలకు కనీస ధర రూ.290 లభించేలా పనులు నిర్వహించాలన్నారు. ఉపాధి కూలీలకు వ్యక్తిగత ఇన్సూరెన్స్ కింద రూ. 20అదేవిధంగా రూ.436లను కూలీల చెల్లించుకోవాలన్నారు. వారికి అన్ని విధాల ప్రమాద బీమా చేస్తుందని తెలిపారు. చీమకుర్తి మండల ఏపీవో రాఘవ రాజు, చీమకుర్తి ఈసీ ప్రవీణ్, క్లస్టర్ ప్లాంటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, సంతనూతలపాడు చీమకుర్తి మండలాల టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రామాలయానికి శిద్దా సుధీర్ విరాళం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలో గల శ్రీనివాస నగర్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన రామాలయం గుడికి మాజీ మంత్రి శిద్దారాఘవ రావు తనయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా వీర వెంకట సుధీర్ కుమార్ 30 వేల రూపాయల ఆర్థిక సహాయం తన ప్రతినిధి మందాడి సుబ్బారావు చేతుల మీదుగా గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల ఇంద్రసేనారెడ్డి, నాగసాని రఘుపతి రెడ్డి, కర్నాటి సాయికుమార్ రెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన దోర్నాల మండలం గంటవానిపల్లె గ్రామంలో మంగళవారం జరిగింది. అందిన సమాచారం కొరకు యలకపాటి ఏసుదానం (40) అనే వ్యక్తి గృహంలో టేబుల్ ఫ్యాన్ స్విచ్ వేస్తుండగా విద్యుత్ శాఖ గురై మృతి చెందారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మార్గం మధ్యలో మృతి చెందినట్టుగా వైద్యులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. దోర్నాల ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దాడి చేసి కేసులా ...

- గుండాయపాలెం ఎంపీటీసీ కుటుంబ సభ్యులపై దాడి అమానుషం
- వైసీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చుండూరి రవిబాబు డిమాండ్

విశాలాంధ్ర- ఒంగోలు : గుండాయపాలెం ఎంపీటీసీ కుటుంబ సభ్యులపై టీడీపీ మూకలు దాడి చేయడమే కాకుండా, రిమ్స్ లో చికిత్స పొందుతున్న వారిని అక్రమంగా పోలీసులు నిర్బంధించటం దుర్మార్గమని వైసీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు పేర్కొన్నారు. ఒంగోలు మండలం గుండాయపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసు కున్న ఘటనపై చుండూరు రవిబాబు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో బాధితులను మంగళవారం పరామర్శించారు. రవిబాబు మాట్లాడుతూ ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గుండాయపాలెం ఎంపీటీసీ కైలా వాణి భర్త ఏడుకొండలు, గ్రామస్తులపై టీడీపీ గూండాలు దాడి చేసి గాయపరచగా వారు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి చికిత్స పొందుతున్న 5 మందిని తాలూకా పోలీసులు రాత్రి 12 గంటల సమయంలో నిర్బంధించి కనిపించకుండా (తాలూకా పోలీసులు నిర్బంధించడం జరిగింది) చేశారన్నారు. రవిబాబు తాలూకా పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. తాలూకా సీఐ అజయ్‌బాబు స్పందించి గూండాయపాలెం వైసీపీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులను వెంటనే కోర్టులో హాజరు పరుస్తానని తెలిపి, రవి బాబు ఇచ్చిన అర్జీలకు రసీదులు అందజేశారు.

ఘనంగా చెన్నయ్య రథోత్సవం



విశాలాంధ్ర-మార్కాపురం : శ్రీదేవి భూదేవి శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవ కార్యక్రమం సోమవారం సాయ ంత్రం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, దామచర్ల జనార్ధన్, సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాధ్‌లు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. స్వామివారి ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం రథం బజార్, అమ్మవారి శాల మీదుగా పాత బస్టాండ్, దోర్నాల బస్టాండ్, నాయుడు వీధుల మీదుగా సాగింది. స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటీ పడ్డారు. ముఖ్యంగా యువకులు ఉండటం విశేషం. రథంపైన ఉన్న ప్రధాన అర్చకులు అప్పనాచార్యులు భక్తులకు స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. హాజరైన ప్రముఖ లకు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గొలమారి శ్రీనివాసరెడ్డి రథసప్తమి ఉత్సవ కమిటీ చైర్మన్ కాశీవిశ్వనాథంలు సాదర స్వాగతం పలికారు.

భారీ బందోబస్తు ఏర్పాటు : చెన్నయ్య రథోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు డీఎస్పీ నాగరాజు ఆదేశాల మేరకు సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

లక్ష్య సాధనలో కృషి పట్టుదలతో పాటు సృజనాత్మకత అవసరం

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి



విశాలాంధ్ర - బాపట్ల : లక్ష్యసాధనలో కృషి,పట్టుదలతో పాటు సృజనాత్మకత కూడా అవసరమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి విద్యార్థులకు తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా ఇంకొల్లులోని ఆదర్శ శ్రీసాయిరామ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు ఎస్పీని కలిసేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు పాఠశాల యాజమాన్యం వారిని తీసుకొని వచ్చారు.జిల్లా ఎస్పీ విద్యార్థులతో మాట్లాడి వారు ఎంచుకున్న లక్ష్యాల గురించి,ఉపాధ్యాయులు బోధించే విధానం గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని,ఆ లక్ష్యాలను సాధించడం కోసం అనునిత్యం కృషి చేయాలన్నారు.లక్ష్యాలను చేరుకోవడం కోసం పుస్తకాలతో పాటు, జనరల్ నాలెడ్జ్,ఉపాధ్యాయులు నేర్పించే మెలకువలు ఉపయోగించుకుని కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ తోటకూర విజయభాస్కర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అవంతి, శ్రావణి, శ్రీలక్ష్మి, అస్మత్ పాల్గొన్నారు.

మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల విచారణ

విశాలాంధ్ర- మార్టూరు : మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల జరుగుతున్న వరుస సంఘటనల నేపథ్యంలో మంగళవారం విచారణ నిర్వహించారు. ఈ నెలలో విధి నిర్వహణలో ఓపి విభాగంలో ఉన్న పిల్లల వైద్యునిపై ఇదే ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తున్న ఓ మహిళ బయట వ్యక్తులను రప్పించి విచక్షణారహితంగా దాడి చేసిన విషయంపై దీనితో పాటు పిల్లల వైద్యుడు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న క్రమంలో ఆయన రెన్యువల్ విషయమై కూడా విచారణ చేపట్టి నట్లు అధికారులు తెలిపారు. విచారణ అధికారులుగా వచ్చిన చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన సివిల్ సర్జన్, మెడికల్ సూపరింటెండెంట్ సి.అరుణ్ కుమార్,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఫణి భూషణ్‌లు ఆసుపత్రి వైద్యులు సిబ్బందిని విచారించారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ విచారణ తాలూకు నివేదికను ఉన్నతా ధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

ఏపీ సీఎన్ ఎఫ్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్‌పై అవగాహన సదస్సును మండలంలోని బుర్లవారిపాలెం గ్రామ పంచాయితీలో చీరాల మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖరీఫ్ పంటల కార్యాచరణ తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. డీపీఎం వి వాణిశ్రీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను, పద్ధతులను వివరించారు. వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించాలన్నారు. మండల ఏపిఎం మధు సూధన్‌రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, మండల సమాఖ్య సమావేశాలలో ప్రకృతి వ్యవసాయాన్ని ఎజెండాగా పెట్టి అవగాహన కల్పిస్తామన్నారు. మాస్టర్ ట్రైనర్ భారతి మాట్లడుతూ ఎన్ఎఫ్ మోడల్ సాగు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సిసిలు శ్రీనివాస రావు, కవిత, బుజ్జి, శ్రీవల్లి, జ్యోతి, సిబ్బంది, వివిఏలు, విహెచ్‌ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అభ్యుదయ రైతులు లేళ్ల వెంకట రమణారావు, గవిని సాల్మన్ రాజులను శాలువాలు కప్పి అభినందించారు.

ముత్తిరెడ్డి బాలనాయుడు స్మారకార్థం కర్రసాము ప్రదర్శన

- ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోలేరమ్మ తల్లి తిరునాళ్ళు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ముత్తిరెడ్డి బాలనాయుడు స్మారకార్థం బాపట్ల పట్టణంలోని ఏఐటీయూసీ ముఠా యూనియన్ బాపట్ల పట్టణ కిరాణా సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో కర్రసాము పదర్శన నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ రాజీవ్ గాంధీ కాలనీలోని ముత్తిరెడ్డి బాలనాయుడుకి ఘనంగా నివాళులు అర్పించి కొండపాటూరు పోలేరమ్మ తల్లి తిరునాళ్ళు సందర్భంగా పోలేరమ్మ తల్లి ప్రభకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపట్ల పట్టణ కిరాణా సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ బాపట్ల ఆధ్వర్యంలో 8వ సంవత్సరం తిరునాళ్ళు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. తిరునాళ్ళు సందర్భంగా రాజీవ్ గాంధీ కాలనీలోని ముత్తిరెడ్డి బాల నాయుడు స్మారక స్థూపం వద్ద నుంచి డీజేలతో, కర్రసాము సాధనగరిడి, కోలా టాలు, డప్పుల కళా కారుల ప్రదర్శనలతో ముఠాకార్మిక యూనియన్ సభ్యులతో కలిసి కొండ పాటూరు పోలేరమ్మ తల్లి ప్రభను ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోనిపూడి రవి కుమార్, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, మామిడి బత్తుల అశోక్, పమిడిపోయిన రామాంజనేయులు, కంచర్ల యేసు రత్నం, బాపట్ల పట్టణ కిరాణా, సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ఉపాధి హామీ పథకం కింద అధికారులు విస్తృతంగా పనులు గుర్తించి, నిరు పేదలకు జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు.ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న అభివృద్ధి పనులపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు.వీక్షణ సమావేశం ద్వారా క్షేత్రస్థాయి అధికారులతోను ఆయన మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలలో వలసలు పూర్తిగా నివారించాలంటే నిరుపేదలకు జీవనోపాధి చూపాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులు, పంట కాల్వల పూడికతీత, మరమ్మతులు చేయాలని, అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ప్రతిరోజు బాపట్ల జిల్లాలో 50 వేల పని దినాలు దాటేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలకు మించి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిలో 73 లక్షల పని దినాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. నిరుపేదలకు పని కల్పిస్తే జిల్లా జిడిపి పెరుగుతుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. యంత్రాలతో పని చేస్తే వారిపై చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యలంక, వాడరేవు, రామాపురం తదితర బీచ్‌లు సుందరీకరణ చేసి అహ్లాదాన్ని పంచే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు.ఉపాధి హామీ పనులను ఈనెలాఖరులోపు గుర్తించాలని, మే నెలలో ప్రతిపాదనలు, తదుపరి మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జూన్ నెలలో పనులు ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలు వేయాలన్నారు. నాలుగువేల ఇంకుడు గుంతలు నిర్మించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 1,952 ఇంకుడు గుంతలు నిర్మించడం ఏమిట న్నారు. ఉపాధి హామీ పనుల అనుసంధానంపై అధికారులకు కనీసం అవగాహన లేకపోవడం ఏమిటని పలువురిని నిలదీశారు.మీరు పనిచేస్తున్న విధుల పట్ల కనీసం అవగాహన లేకపోతే ఎలా పని చేస్తారు, నిబద్ధతతో పనిచేయాలని ఆయన మందలించారు. ఉపాధి హామీ పథకం అనుసంధా నంతో ఉద్యాన పంటలు లక్ష్యం మేరకు నాటాలని ఆయన చెప్పారు.పంట కాల్వలలో నీరు లేనప్పుడే పనులు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటి శ్రీకృష్ణకు పితృవియోగం

పలువురు నివాళులు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ తండ్రి గొట్టిపాటి లక్ష్మి నారాయణ మృతి చెందారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు విన్నకోట సురేష్ లక్ష్మినారాయణ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నివాళులర్పించిన వారిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయి బాబు, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు కెల్లంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే కళ్యాణి చెప్పారు. మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో మంగళవారం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయులు ఎన్రోల్మెంట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రభుత్వబడుల్లో చదివే విద్యార్థులకు తల్లికి వందనం, యూనిఫారాలు, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తున్నామని, పిల్లలను ప్రభుత్వ పాఠశా లలో చేర్పించాలని ఆమె కోరారు. జె రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకో వాలని మున్సిపల్ కమీషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. పట్టణంలోని మూర్తి రక్షణ నగర్ వద్దగల బాపట్ల పురపాలక సంఘం మంచినీటి చెరువును మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. వేసవి ఎద్దడి దృష్ట్యా చెరువును మోటార్ల ద్వారా నింపే ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రస్తుత నీటిమట్టం 19 అడుగులగా ఉందన్నారు. రానున్న 4 రోజుల్లో పూర్తిస్థాయి 24 అడుగుల సామర్థ్యాన్ని నింపుతామన్నారు. వేసవి అయినప్పటికీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వారి ఆదేశాల ప్రకారం తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజూ సరఫరా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్ కృష్ణారెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.